# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

ఏప్రిల్, 2025






## పారకులకు
# శ్రీరామనవమి
## శుభాకాంక్షలు!



# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

ఏప్రిల్ , 2025

సంపుటి-4

సంచిక-4


## విషయ సూచిక


01 సంపాదకీయం — బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

03 శ్రీ గణేశ పురాణం — శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య

04 శ్రీ వేంకటేశ్వర రహస్యం — శ్రీమతి నడుముక్కల శ్రీకలి

05 పురాణంలో మహిళలు — శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం

06 ఐశ్వర్యయోగం — బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

07 ఋషిచరిత్ర — శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం

08 కాశీ కథలు — శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం

09 స్తోత్రమాలిక — బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్

12 గురుదేవుల జీవన కవనము — శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం


శ్రీ మహాగణాధిపతయే నమః    శ్రీ గురుభ్యోనమః    శ్రీ మాత్రే నమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

https://srivaddipartipadmakar.org


© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.





యజ్ఞముల ద్వారా, అగ్నికార్యముల ద్వారా పరమాత్మతో మనలను అనుసంధానం చేస్తాడు పంచభూతదివ్యస్వరూపుడు అగ్నిభగవానుడు.ఆ అగ్నిభగవానుని ద్వారా వశిష్ఠునికి చెప్పబడి వేదవ్యాసునిచే లోకానికి అందించబడినది ఈ అగ్నిపురాణం. సంక్షిప్తంగా నవాహ (౯ రోజుల) పారాయణమునకు వీలుగా అభినవశుక, ప్రవచననిధి పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు, వారి దివ్యాశీస్సులతో తమ శిష్యులచే సంకలం చేయించిన ఈ గ్రంధాన్ని భక్తిశ్రద్ధలతో పారాయణ చేసినవారికి సమస్త వాస్తుదోషాలు, శత్రుపీడలు తొలగి, భయంకర కష్టాల్లోంచి బయటపడతారు. పుష్కరంలో స్నానం చేసి నూరు కపిలగోవులను దానం చేసిన మహాఫలితం పొందుతారు.

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org

## సంపాదకీయం

# రామో విగ్రహవాన్ ధర్మః

గుణవంతుడు, వీర్యవంతుడు, ధర్మమెరిగినవాడు, కృతజ్ఞుడు, సత్యం పలికేవాడు, దృఢవ్రతుడు, శీలము కలిగిన వాడు, సర్వప్రాణులకు హితము కలిగించేవాడు, విద్వాంసుడు, సమర్థుడు, అందరికీ ప్రియుడు, ఆత్మవంతుడు (తనను తాను ఎరిగిన వాడు), కోపాన్ని జయించినవాడు, కాంతివంతుడు, అసూయ లేనివాడు, దేవతలను కూడా భయపెట్టే కోపం కలిగినవాడు, ఈనాటి కాలములో ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి నారదుడిని అడిగాడు.శ్రీ రాముడు మర్యాదాపురుషోత్తముడు.రాముని ప్రవర్తయే ధర్మము. ఈ 16 గుణాలు కలిగిన వాడు శ్రీరాముడు అని నారదుడు సమాధానం ఇచ్చాడు.

శ్లో|| కో న్వస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్।
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః॥
శ్లో|| చారిత్రేణ చ కో యుక్తః సర్వభూతేషు కో హితః।
విద్వాన్ కః కస్సమర్థశ్చ కశ్చైకప్రియదర్శనః1
శ్లో|| ఆత్మవాన్ కో జితక్రోధో ద్యుతిమాన్ కో నసూయకః।
కస్య బిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే।
శ్లో|| ఏతదిచ్ఛామ్యహం శ్రోతుం పరం కౌతూహలం హి మే।
మహర్షే త్వం సమర్థో సి జ్ఞాతుమేవంవిధం నరమ్ ॥
శ్లో|| శ్రుత్వా చైతత్ త్రిలోకజ్ఞో వాల్మీకేర్నారదో వచః।
శ్రూయతామితి చామంత్ర్య ప్రహృష్టో వాక్యమబ్రవీత్, ॥
శ్లో|| బహవో దుర్లభాశ్చైవ యే త్వయా కీర్తితా గుణాః।
మునే వక్ష్యామ్యహం బుద్ధ్వా తైర్యుక్తః శ్రూయతాం నరః।
శ్లో|| ఇక్ష్వాకువంశప్రభవో రామో నామ జనైః శ్రుతః।
నియతాత్మా మహావీర్యో ద్యుతిమాన్ ధృతిమాన్ వశీ।
శ్లో|| బుద్ధిమాన్ నీతిమాన్ వాగ్మీ శ్రీమాన్ శత్రు నిబర్హణః।
విపులాంసో మహాబాహుః కంబుగ్రీవో మహాహనుః ॥
(రామాయణం, బాలకాండ శ్లో.1.1.2— 1.1.9)

"రామో విగ్రహవాన్ ధర్మః" అంటే "రాముడు ధర్మస్వరూపుడు" అని రామాయణం చెబుతుంది. శ్రీరాముడు తండ్రి మాట జవదాటని కుమారుడు. గురుభక్తి కలిగిన విద్యార్థి, క్రమశిక్షణ కలిగిన ధర్మ ప్రభువు. రాముడిని గుణాలను వర్ణించడానికి యుగాలు సరిపోవు. రాముడిని ఆదర్శంగా స్వీకరించి తరించాలని అనేక మంగళాశాసనాలను చేస్తున్నాను......

"శ్రీ రామ జయం" "జై శ్రీరాం!"

తింటూ రామయను, తినకున్న రామయను తినిపిస్తూ రామయను తింటూ రామయను, తినకున్న రామయను తినిపిస్తూ రామయను రాం రాం రాం నీవు తినిపిస్తూ రామయను రాం రాం రాం రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం రాం శ్రీ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం

వండుతూ రామయను, వడ్డిస్తూ రామయను, వండుతూ రామయను, వడ్డిస్తూ రామయను వండకున్న రామయను రాం రాం రాం నీవు వండకున్న రామయను రాం రాం రాం రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం రాం శ్రీ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం

నవ్వుతూ రామయను నవ్వకున్న రామయను, నవ్వుతూ రామయను నవ్వకున్న రామయను, నవ్విస్తూ

రామయను రాం రాం రాం, నువ్వూ నవ్విస్తూ రామయను రాం రాం రాం రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం రాం శ్రీ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం

ఏడుస్తూ రామయను, ఏడ్వకున్న రామయను, ఏడిపిస్తూ రామయను, ఏడుస్తూ రామయను, ఏడ్వకున్న రామయను, ఏడిపిస్తూ రామయను నువ్వూ ఏడిపిస్తూ రామయను రాం రాం రాం రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం రాం శ్రీ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం

వద్దిపర్తి పద్మాకర్



# శ్రీ గణేశ పురాణం



శ్రీకృష్ణ కవచం అమోఘశక్తి కలది. దానిని చదువుతూ తన గండ్రగొడ్డలిని గణపతిపైకి విసరాడు. ఆ గండ్రగొడ్డలి గణపతి దంతాలలో ఒకదానిని విరగగొట్టింది. ఆ విధంగా ఒక కల్పంలో గణపతి ఏకదంతుడు అయ్యాడు. గణపతి ఏకదంతుడు అవ్వడానికి ఒక్కొక్క కల్పంలో ఒక్కొక్క కారణం, ఆ కారణానికి సంబంధించిన కథలు ఉన్నాయి. భార్గవరాముని చేతిలో ఉన్న గండ్రగొడ్డలి శివుడు అనుగ్రహించి ఇచ్చినది. అది ఎవరిపై ప్రయోగించినా వ్యర్థం కాదు.

శ్లో॥ పితురవ్యర్థమస్త్రంచ దృష్ట్వా గణపతిః స్వయమ్
జగ్రాహ వామదంతేన నాస్త్రం వ్యర్థం చకార హ ॥

(బ్ర.వై.పు.తృతీయ ఖండం.అ.43.శ్లో.33)

తన తండ్రి అయిన శివుని గొడ్డలి అది. అందుకే దానిని చూచి గణపతి, అది వ్యర్థం కారాదు కనుక, దానిని తన ఎడమవైపు గల దంతానికి తగిలేలా చేసుకొన్నాడు. వామదంతం పెద్ద శబ్దంతో విరిగిపోయింది. తిరిగి పరశువు పరశురాముని చేతికి చేరింది. ఆ దృశ్యం చూచి వీరభద్రుడు, కుమారుడు, క్షేత్రపాలకులు, ఇంకా శివానుచరులు పెద్ద పెట్టున అరిచారు. గణపతి దంతం విరిగిపడినప్పుడు భూమి కంపించింది. కైలాసవాసులు భీతిల్లి మూర్ఛపోయారు. శివుడు పార్వతీసమేతంగా తన నివాసం నుండి బయటకు వచ్చాడు. దంతం విరిగి, ఎఱ్ఱబడిన ముఖంతో ఉన్న గణపతిని చూచాడు. ఇంత జరిగినా గణపతి ఏమాత్రం కోపగించక శాంతంగానే ఉన్నాడు. జరిగింది తెలుసుకొన్న దుర్గకు భార్గవరామునిపై కోపం కలిగింది. గణపతిని దగ్గఱకు తీసుకొని ఆశీర్వదించింది. శివునితో ఇలా అన్నది — శివా! కైలాసవాసులు రాగద్వేషాతీతులు. కైలాసంలో ఉన్న ప్రతిజీవి శివస్వరూపాలే. ఇక్కడి శైవులకు గణపతి — పరశురాముడు సమానులే. నేడు పవిత్ర కైలాసంలో శివాజ్ఞ పాటిస్తూ, కైలాసద్వారం వద్ద కావలి ఉన్న గణపతిపై భార్గవుడు పరశువును ప్రయోగించి దంతాన్ని భగ్నం చేయడం చూసావు గదా! ఇప్పుడు మన కర్తవ్యం నిర్వచించు.

.. ఇంకా ఉంది

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

## దానాలు – ఫలితాలు

శ్లోII తస్మాద్వేంకట శైలేంద్రః పుణ్యః పాపవినాశనః
తస్మింశ్చ జలదానం తు విష్ణులోక ప్రదాయకమ్ I
ఏవం వః కథితా విప్రా జలదానస్య వైభవమ్
వేంకటాద్రే మహాపుణ్యే సర్వపాతక నాశనే II

(స్కాం.పు.వై.ఖం.అ.16.శ్లో.46,47)


వేంకటాద్రి పుణ్యస్థలం. సకల పాపాలను తొలగిస్తుంది. అక్కడ జలదానం చేసిన వారికి విష్ణులోకం లభిస్తుంది. ఇది జలదాన వైభవం. మహిమ. వేంకటేశ్వరుని అనుగ్రహం పొందాలి అనుకొనేవారు చలివేంద్రాన్ని తమకు కుదిరిన చోట ఏర్పాటు చేసి, వేంకటాచలాన్ని తలచుకొంటే చాలు. వేంకటేశుని సన్నిధిలో జలదానం చేసిన పుణ్యం లభిస్తుంది. కనుక భక్తులు ప్రణవపీఠం ఏర్పాటు చేసే చలివేంద్రాలలో భాగస్వాములు అయి తరించగలరు.



....ఇంకా ఉంది

# పురాణం లో మహిళలు

## దేవహూతి



వివాహం తర్వాత, దేవహూతి తన భర్తకు ఎంతో అంకితభావం మరియు భక్తితో సేవ చేస్తూనే ఉంటుంది. ఆమె ఎప్పుడూ తాను ఒక అద్వితీయ సౌందర్యవతినని గర్వం ప్రదర్శించదు. ఇలాగే చాలా సంవత్సరాలు గడిచిపోతాయి. ఒకరోజు కర్దముడు తన భార్య దేవహూతిని చూసి ఆమె సేవకు చాలా సంతోషిస్తాడు. దేవహూతి ఎంతో అంకితభావం గల భార్య. తన భర్తకు సేవ చేయడంలో తన శరీరాన్ని పోషించుకోవడం కూడా మర్చిపోయింది. ఆ అద్వితీయ సౌందర్యవతి శరీరం కృశించిపోయి, ఆమె సన్యాసినిలా అయిపోయింది. అందువల్ల, కర్దముని హృదయం తన భార్య పట్ల కరుణతో నిండిపోతుంది మరియు ధర్మాన్ని నిరంతరం ఆచరించడం ద్వారా భగవంతుని అనుగ్రహాన్ని మరియు అద్భుతమైన విజయాలను పొందవచ్చని ఆమెకు చెబుతాడు. కర్దముడు తపస్సు ద్వారా పొందిన సంపద మరియు ప్రయోజనాలన్నీ దేవహూతికి కూడా సేవ చేయడం వల్ల లభించాయి. దీనితో పాటు, కర్దముడు ఆమెకు దైవిక దృష్టి అనే వరం ఇస్తాడు, దాని సహాయంతో దేవహూతి మొత్తం సృష్టిని చూడగలదు. అటువంటి వరం ఇచ్చిన తరువాత, కర్దమ మహర్షి తన భార్యకు సంతానం కలగాలనే కోరికను అర్థం చేసుకుని, తన భార్య కోరికను తీర్చడానికి ఒక దివ్య విమానాన్ని సృష్టిస్తాడు. అందులోకి అడుగు పెట్టే ముందు, కర్దముడు తన భార్య దేవహూతిని బిందు సరోవరంలో స్నానం చేయమని కోరాడు. దేవహూతి బిందు సరోవరంలోకి అడుగుపెట్టగానే, చాలా మంది అందమైన స్త్రీలు ముందుకు వచ్చి ఆమెను పలకరించి, తాము ఆమె పరిచారకులమని చెప్పారు. ఆమెకు స్నానం చేయించిన తర్వాత, వారు ఆమెను దివ్యమైన ఆభరణాలతో అలంకరించారు. దేవహూతి తన అందాన్ని అద్దంలో చూడగానే, ఆమెకు తన భర్త గుర్తుకు వస్తాడు. వెంటనే ఆమె దగ్గరలో తన భర్త కర్దముడు ఉన్నాడు. అప్పటి నుండి, ఆ జంట ఆ విమానంలో ప్రయాణిస్తూ చాలా సంవత్సరాలు ఆనందకరమైన జీవితాన్ని గడుపుతారు. కర్దమ, వారికి తొమ్మిది మంది కుమార్తెలు పుట్టారు. ఒకరోజు, కర్దమ మహర్షి తన కోరిక మేరకు సన్యాసి కావాలని కోరుకుంటాడు. అప్పుడు దేవహూతి తనకు ఇప్పటివరకు కుమార్తెలు మాత్రమే జన్మించారని, ఆమెకు కూడా ఒక కుమారుడు కావాలని

....ఇంకా ఉంది

# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః | శ్రీ మాత్రేనమః | శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 342 . క్షేత్రేశీ (ఓం ఐం హ్రీం శ్రీం క్షేత్రేశ్యై నమః)



క్షేత్రములకు అధిష్ఠాన దేవత — క్షేత్రములు అంటే ఏమిటో 341 వ నామంలో వివరించాము. వాటన్నింటినీ పరిపాలించునది కనుక అమ్మవారిని క్షేత్రేశి అంటారు. శివశక్తి అని కూడా చెప్పవచ్చు. కర్మలకు తగిన ఫలాలను అనుభవించే జీవుని రూపంలో ఉంటుంది కనుక అమ్మను క్షేత్రేశి అన్నారు. కర్మలను తొలగించుకోవడం, కర్మఫలాలను అనుభవించకుండా విడిచిపెట్టడం బ్రహ్మ వల్ల కూడా కాదు. కాని అమ్మను పట్టుకొంటే స్వల్పంగా అనుభవించి, వాటి నుండి జీవుడు బయటపడతాడు. అందువల్ల క్షేత్రేశీ నామం చాలా గొప్పదని గ్రహించాలి.

### మంత్రప్రయోగవిధానం — ఫలితం

కొంతమంది శరీరంపైనా, ఇంద్రియాలపైనా, మనస్సుపైనా నిగ్రహం కోల్పోయి అనవసరంగా వివాదాలలో చిక్కుకొంటారు. అటువంటివారికీ మంత్రం అద్భుతమైనది. ఈ మంత్రాన్ని అష్టమీ, నవమీ చతుర్దశీ తిథులలోనూ, ముఖ్యమైన పనులపై వెళ్ళేటప్పుడూ 108 సార్లు జపించుకొంటే లేనిపోని తగాదాలు రావు. మన శరీరం, మనస్సు మన అదుపులో ఉంటాయి.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

## ఋషి చరిత్ర

# జమదగ్ని మహర్షి

జమదగ్ని జీవితంలో మరొక అత్యద్భుతమైన గాథ ఉంది. జమదగ్ని పితృకార్యనిర్వహణ కోసం తెచ్చిన పాలు కొన్ని కారణాంతరాల వల్ల మలినం అయిపోయిన కారణంగా పితృకార్యం నిర్వహించలేకపోయాడు. మలినం చేసిన వ్యక్తిని క్షమించాడు. దానికి పితృదేవతలు అగ్రహించి అన్ని వేళల్లోనూ శాంతం పనికిరాదు. సమయానుకూలంగా ఆగ్రహం ప్రదర్శించకపోతే అనర్థాలు కలుగుతాయి. తప్పులు చేసే వ్యక్తులకు భయం కలుగదు. అందువల్ల పితృదేవతలు జమదగ్నిని "నకులమై పుట్టు" అని శపించారు. నకులము అంటే ముంగిస, జమదగ్ని శాపావకాశాన్ని ఇవ్వమని కోరగా అందుకు పితృ దేవతలు లోకమంతా మెచ్చుకునే ఒక కార్యక్రమాన్ని తప్పు అని నిరూపిస్తే నీకు శాపం తొలగిపోతుంది అని పలికారు. మరుసటి జన్మలో జమదగ్ని ముంగిసగా జన్మించాడు. ఒకనాడు ఒక పేదబ్రాహ్మణుడు కొద్దిగా తినుబండారాలు సంపాదించుకుని తన కుటుంబంతో ఆరగించటానికి కూర్చునేసమయంలో ధర్మదేవత అతణ్ణి పరీక్షించాలని వచ్చి ఆహారాన్ని యాచించాడు. వెంటనే ఆ పేద బ్రాహ్మణుడు తనకు గల మొత్తం ఆహారాన్ని దానంగా ఇచ్చాడు. మరునాడు కొద్దిగా గంజినీళ్ళు సంపాదించుకోగా దానినికూడా ధర్మదేవత యాచించి స్వీకరించాడు. మరుసటి రోజు వారు మంచినీరు త్రాగుతుండగా, దానిని కూడా ధర్మదేవత స్వీకరించాడు. వారి దయాగుణానికి సంతోషించిన ధర్మదేవత వారికి ముక్తిని ప్రసాదించాడు. తాను ఆహారాన్ని స్వీకరించిన తరువాత కొద్దిపాటి నీళ్ళతో ధర్మదేవత తన చేతులు శుభ్రం చేసుకున్నది. అదే సమయంలో ముంగిస రూపంలో ఉన్న జమదగ్ని ఆ నీటిలో నడవటంవల్ల అతని శరీరం సగభాగం బంగారు వర్ణం లోనికి మారిపోయింది. మిగిలిన సగభాగం కూడా బంగారువర్ణంలోనికి మార్చుకోవటానికి నీళ్ళు లేకపోవటంవల్ల నిరాశతో వెనుతిరిగాడు. అప్పటినుండి తన మిగిలిన శరీరాన్ని బంగారు వర్ణంలోనికి మార్చుకోవటానికి దానధర్మాలు జరిగే అనేక ప్రదేశాలను సంచరిస్తున్నాడు. కాని ఫలితం కనబడలేదు. ఆ తర్వాత కొద్దికాలానికి ధర్మరాజు రాజసూయయాగం చేసి లక్షలకొలది బ్రాహ్మణులకు బంగారు పళ్ళాలలో అన్నదానం చేస్తున్నాడు. ఆ విప్రులు చేతులు కడుక్కునే నీరు వరదలా పారుతోంది. భోజనం చేసిన విప్రులు ధర్మరాజు దానాన్ని ఎంతగానో శ్లాఘిస్తున్నారు. ఇది తెలుసుకున్న ముంగిన తన మిగిలిన శరీరభాగం కూడా బంగారువర్ణంలోనికి మార్చుకోవాలని అక్కడికి వచ్చి ఆ నీటిలో స్నానం చేసింది. కానీ, ఆ నీటిప్రభావం ఏమీ కనబడలేదు. ధర్మరాజు చేసే అన్నదానంలో ఎటువంటి ప్రభావం లేదని, పూర్తిగా వ్యర్ధమని నిందించింది. ధర్మరాజు కారణం కోరగా పేదబ్రాహ్మణుని దానం గురించి తెలిపి, అదే నిజమైన దానమని తెలిపింది. వ్యక్తి తన శక్తి అనుసరించి దానం ఇవ్వాలి. శక్తి ఉండి కూడా కొద్దిగా దానం చేసి యథాశక్తి అనరాదు. అది దోషము. ధర్మరాజు చేసిన ఈ చిన్న దోషాన్ని నిరూపించి ధర్మసూక్ష్మాన్ని వివరించింది. దానగుణం యొక్క అంతరార్థం తెలిపింది. లోకమంతా ఒప్పుకున్న ఒక ధర్మకార్యాన్ని, జమదగ్ని తప్పని నిరూపించిన కారణంగా ముక్తి కలిగింది. తరువాత జన్మరాహిత్యంకలిగింది.

...ఇంకా ఉంది

శ్రీ రామ జయ రామ

జయ జయ రామ

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం



యోగినీ దేవతలు,సూర్యుడు,బ్రహ్మ,ప్రమధ గణములు కాశీ నుండి దివోదాసుడిని తప్పిస్తాము అని శివుని దగ్గర నుండి కాశీకి చేరుకొని అక్కడ దివోదాసు రాజ్యంలో ఎటువంటి ధర్మ లోపమును చూడలేక, తిరిగి శివుడికి తమ ముఖమును చూపించలేక కాశీ లో శివలింగములను ప్రతిష్ఠించి శివస్మరణ చేసుకుంటూ,కాశీలో శివస్మరణ చేసిన వారిని శివుడు క్షమిస్తాడు అని కాశీలో కాలం గడుపుతూ ఉన్నారు.ప్రమధ గణములు కూడా తిరిగి రాకపోవడంతో శివుడు మళ్లీ ఆలోచనలో పడ్డాడు. ఎందుకు తిరిగి రాలేదు అని విశ్వేశ్వరుడు ఆలోచించసాగాడు.శివుడు ఈ విధంగా అనుకున్నారు "కాశీలో ప్రవేశించినవారు నా శరీరంలో ప్రవేశించినట్టే,ఆనందవనమున ప్రవేశించి ఇతర విషయముల పైన మనసుపడ్డవారు సదా ఆనంద హీనులవుతారు.ఈనాటికి కాకపోయినా రేపైనా మరణం తప్పదు, అది గ్రహించి కాశీనీ విడవకుండా సేవించాలి. బుద్ధిమంతులు కాశీని ఎన్నటికీ విడవరు.కాశీ యందు ఎన్నికష్టములు కలిగినా, ఎన్ని విఘ్నములు కలిగినా,ఎన్ని బాధలు వచ్చినా సహించి కాశీలో స్థిరముగా ఉండవలెను. భోగములు క్షణకాలపు సుఖమును మాత్రమే అందించగలుగుతాయి,కానీ కాశీ ఇహపరములందు సుఖమునిస్తోంది.పంచక్రోశాత్మకము నా శరీరము, భక్తుల మోక్షమునకు కారణమైనది.సంసారంలో అల్లాడిపోతున్న వారికి జనన మరణాల చట్రంలో ఇరుక్కున్న వారికి కాశీ మాత్రమే విశ్రాంతినిస్తోంది. మోక్షమునకు కాశీ ఒక గొడుగువంటిది, నా త్రిశూలము ఆ గొడుగుకు ఆధారము. నిరంతర సుఖప్రాప్తికి,కష్టం లేకుండా మోక్షమును కోరేవారికి కాశీ మించిన మార్గం మరొకటి లేదు.ఆనందవనంలో నివసించే వారికి మోక్షము లభిస్తుంది. పుణ్యాత్ములు కాశీ కాశీ కాశీ అనకుండా జీవించి ఉండలేరు. నిరంతరం కాశీ నామామృతమునే వారు కోరుకుంటారు. నేను మమతారహితుడును సర్వాత్మకుండును,సర్వ భూతములకు అధిపతిని, కారణములకే కారణుడను.కాశీ నామ జపము చేయువారు నాకు ప్రీతిపాత్రులు వారందరూ నాకు ఆప్తులు.ఈ రహస్యం తెలిసిన యోగినీ దేవతలు కాశీలో ఉండినారు. ఈ విషయం తెలిసిన సూర్యుడు బ్రహ్మాదులు కూడా తిరిగి కాశీని వదలలేదు.నాకు అత్యంత ప్రీతిపాత్రులైన ప్రమథగణములు కూడా కాశీ మహత్తు గుర్తించి కాశీలోనే ఉండిపోయినారు. " అని మహాదేవుడు తలచెను. ఆ తర్వాత శివుడు తన కుమారుడైన గణపతిని పిలిచాడు " ఓ గణేశ! నీవు తక్షణమే కాశీకి వెళ్ళు. మన గణములతో దివోదాసుడుని కాశీ నుండి తప్పించే ప్రయత్నం చేయి,మనవారి విఘ్నములులన్నింటినీ తొలగించు,దివో దాసుడికి విఘ్నములు కలిగించు. అని పలికెను.గణపతి శివుడికి నమస్కరించి వారణాసికి బయలుదేరెను.

...ఇంకావుంది

## స్తోత్రమాలిక

# శ్రీ సీతారామకల్యాణ ఘట్టం

యస్మింస్తు దివసే రాజా చక్రే గోదానముత్తమమ్ | తస్మింస్తు దివసే శూరో యుధాజిత్ సముపేయివాన్ || 1 ||

పుత్రః కేకయరాజస్య సాక్షాద్భరతమాతులః | దృష్ట్వా పృష్ట్వా చ కుశలం రాజానమ్ ఇదమబ్రవీత్ || ౨ ||

కేకయాధిపతీ రాజా స్నేహాత్ కుశలమబ్రవీత్ | యేషాం కుశలకామోసి తేషాం సంప్రత్యనామయమ్ || 3 ||

స్వస్రీయం మమ రాజేన్ద్ర ద్రష్టుకామో మహీపతిః | తదర్థముపయాతో హమ్ అయోధ్యాం రఘునందన || 4 ||

శ్రుత్వా త్వహమయోధ్యాయాం వివాహార్థం తవాత్మజాన్ | మిథిలామ్ ఉపయాతాంస్తు త్వయా సహ మహీపతే |

త్వరయాభ్యుపయాతోహం ద్రష్టుకామః స్వసుస్సుతమ్ || 5 ||

అథ రాజా దశరథః ప్రియాతిథిముపస్థితమ్ | దృష్ట్వా పరమసత్కారైః పూజార్హం సమపూజయత్ || 6 ||

తతస్తాముషితో రాత్రిం సహ పుత్రైర్మహాత్మభిః || ౭ ||

ప్రభాతే పునరుత్థాయ కృత్వా కర్మాణి కర్మవిత్ | ఋషీం స్తదా పురస్కృత్య యజ్ఞవాటముపాగమత్ || 8 ||

యుక్తే ముహూర్తే విజయే సర్వాభరణభూషితైః | భ్రాతృభిః స్సహితో రామః కృతకౌతుకమంగలః || ౯ ||

వసిష్ఠం పురతః కృత్వా మహర్షీనపరానపి | పితుః స్సమీపమాశ్రిత్య తస్థౌ భ్రాతృభిరావృతః ||

వసిష్ఠో భగవానేత్య వైదేహమిదమబ్రవీత్ || 10 ||

రాజా దశరథో రాజన్ కృతకౌతుకమంగలైః | పుత్రైః నరవర శ్రేష్ఠదాతారమ్ అభికాంక్షతే || 11 ||

దాతృప్రతిగ్రహీతృభ్యాం సర్వార్థాః ప్రభవంతి హి | స్వధర్మం ప్రతిపద్యస్వ కృత్వా వైవాహ్యముత్తమమ్ || ౧౨ ||

ఇత్యుక్తః పరమోదారో వసిష్ఠేన మహాత్మనా | ప్రత్యువాచ మహాతేజా వాక్యం పరమధర్మవిత్ || 13 ||

కః స్థితః ప్రతిహారో మే కస్యాజ్ఞా సంప్రతీక్ష్యతే | స్వగృహే కో విచారోస్తి యథా రాజ్యమిదం తవ || 14 ||

కృతకౌతుకసర్వస్వా వేదిమూలముపాగతాః | మమ కన్యా మునిశ్రేష్ఠ! దీప్తా వహ్నేరివార్చిషః || 15 ||

సజ్జోహం త్వత్ప్రతీక్షోస్మి వేద్యామస్యాం ప్రతిష్ఠితః | అవిఘ్నం కురుతాం రాజా కిమర్థమవలంబతే || 16 ||

తద్వాక్యం జనకేనోక్తం శ్రుత్వా దశరథ స్తదా | ప్రవేశయామాస సుతాన్ సర్వాన్ ఋషిగణానపి || 17 ||

తతో రాజా విదేహానాం వసిష్ఠమిదమబ్రవీత్ | కారయస్వ ఋషే సర్వమ్ ఋషిభిః సహ ధార్మిక |

రామస్య లోకరామస్య క్రియాం వైవాహికీం విభో || 18 ||

తథే త్యుక్త్వాతు జనకం వసిష్ఠో భగవానృషిః | విశ్వామిత్రం పురస్కృత్య శతానందం చ ధార్మికమ్ || 19 ||

ప్రపామధ్యే తు విధివత్ వేదిం కృత్వా మహాతపాః | అలంచకార తాం వేదిం గంధపుష్పైః సమంతతః || 20 ||

సువర్ణపాలికాభిశ్చ ఛిద్రకుంభైశ్చ సాంకురైః | అంకురాఢ్యైశ్శరావై శ్చ ధూపపాత్రై స్సధూపకైః || 21 ||

శంఖపాత్రైః స్రువైః స్రుగ్భిః పాత్రైరర్ఘ్యాభిపూరితైః | లాజపూర్ణైశ్చ పాత్రీభిః అక్షతైరభిసంస్కృతైః || 22 ||

దర్భైస్సమైస్సమాస్తీర్య విధివన్మంత్ర పూర్వకమ్ || 23 ||

అగ్నిమాధాయ వేద్యాం తు విధిన్మంత్ర పురస్కృతమ్ || జుహావాగ్నౌ మహాతేజా వసిష్ఠో భగవాన్ ఋషిః || 24 ||

శ్రీ సీతారామ కల్యాణమహోత్సవఘట్టః

తత స్సీతాం సమానీయ సర్వాభరణభూషితామ్ | సమక్షమగ్నే స్సంస్థాప్య రాఘవాభిముఖే తదా |

అబ్రవీజ్జనకో రాజా కౌసల్యానందవర్ధనమ్ || 25 ||

ఇయం సీతా మమ సుతా సహధర్మచరీ తవ | ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా || 26 ||

పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా | ఇత్యుక్త్వా ప్రాక్షిపద్రాజా మంత్రపూతం జలం తదా || 27 ||

సాధు సాధ్వితి దేవానామ్ ఋషీణాం వదతాం తదా | దేవదుందుభినిర్ఘోషః పుష్పవర్షో మహానభూత్ || 28 ||

ఏవం దత్త్వా తదా సీతాం మంత్రోదకపురస్కృతామ్ | అబ్రవీజ్జనకో రాజా హర్షేణాభి పరిప్లుతః || 29 ||

లక్ష్మణాగచ్ఛ భద్రం తే ఊర్మిళామ్ ఉద్యతాం మయా | ప్రతీచ్ఛ పాణిం గృహ్ణీష్వ మా భూత్ కాలస్య పర్యయః || 30 ||

తమేవముక్త్వా జనకో భరతం చాభ్యభాషత | గృహాణ పాణిం మాండవ్యాః పాణినా రఘునందన || 31 ||

శత్రుఘ్నం చాపి ధర్మాత్మా అబ్రవీజ్జనకేశ్వరః | శ్రుతకీర్త్యా మహాబాహో పాణిం గృహ్ణీష్వ పాణినా || 32 ||

సర్వే భవంతః  స్సౌమ్యాశ్చ సర్వే సుచరితవ్రతాః | పత్నీభి స్సంతు కాకుత్స్థా మాభూత్  కాలస్య పర్యయః || 33 ||

జనకస్య వచః  శ్రుత్వా పాణీన్ పాణిభి రస్పృశన్ | చత్వారస్తే చతస్ృణాం వసిష్ఠస్య మతే స్థితాః || 34 ||

అగ్నిం ప్రదక్షిణీకృత్య వేదిం రాజానమేవ చ | ఋషీం శ్చైవ మహాత్మానః సభార్యా రఘుసత్తమాః || 35 ||

యథోక్తేన తదా చక్రుర్వివాహం విధిపూర్వకమ్ || 36 ||

పుష్పవృష్టి ర్మహత్యాసీత్  అంతరిక్షాత్ సుభాస్వరా | దివ్యదున్దుభినిర్ఘోషైః  గీతవాదిత్రనిస్వనైః || 37 ||

ననృతుశ్చాప్సరస్సంఘా గంధర్వాశ్చ జగుః కలమ్ | వివాహే రఘుముఖ్యానాం తదద్భుత మదృశ్యత || 38 ||

ఈదృశే వర్తమానే తు తూర్యోద్ఘుష్టనినాదితే | త్రిరగ్నిం తే పరిక్రమ్య  ఊహుర్భార్యా మహౌజసః || 39 ||

అథోపకార్యాం జగ్ముస్తే సభార్యా రఘునందనాః | రాజా ప్యనుయయౌ పశ్యన్ సర్షిసంఘ స్సబాంధవః || 40 ||



# గురుదేవుల జీవన కవనము

## అష్టవింశతిః అధ్యాయః



పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువుగారితో యాత్రలు చాలా విశేషమైనవి.గురుదేవులతో యాత్ర వలన క్షేత్రములలో దేవీ దేవతల అనుగ్రహము శీఘ్రముగా కలుగుతుంది .గురుదేవులు ప్రతి భక్తుడిని ప్రేమతో ఆదరించి వారిని అనుగ్రహిస్తారు.యాత్రా అనుభవములు గురించి భక్తులను అడిగితే కొన్ని గంటలైన భక్తులు చెప్తూ ఉంటారు. బాల్యం నుండి వద్దిపర్తి పద్మాకర్ గారికి ఆధ్యాత్మిక ఆలోచనలు నిరంతరం ఉండేవి,వారి నాన్నగారు చలపతిరావు గారు కూడా నిరంతరం అమ్మను ధ్యానిస్తూ ఉండేవారు,వారు కూడా శ్రీచక్ర ఉపాసకులు.తండ్రి నుండి సంస్కారంతో పాటు అమ్మపై భక్తిని కూడా పెంచుకున్నారు గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గురువుగారు. అమ్మవారి పైన పంచదశీ మహామంత్రంతో సంపుటీకరణ చేసిన శ్రీచక్ర నవావరణ పూజ చేయడం ఊహ తెలిసినప్పటినుంచి జరుగుతూనే ఉన్నది.1999,నైమిశారణ్యంలో భాగవత సప్తాహం చేసారు పూజ గురుదేవులు వద్దిపర్తి పద్మాకర్ గారు.నైమిశారణ్యంలో లింగధారిణి అమ్మవారి దర్శనార్థం ఆలయానికి వెళ్లారు,అక్కడ అమ్మ నా మూర్తిని ప్రతిష్ఠ చేయమని, పూజించమని గురువుగారికి స్వయంగా సందేశం ఇచ్చారు.అప్పటికి వారు ఇంకా అధ్యాపకులుగానే పనిచేస్తుండేవారు.అమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేయమన్నా కూడా ఆసక్తి చూపించలేకపోయారు.మనసులో ₹3000 జీతంతో ఉద్యోగం చేస్తున్న నాకు ఈ విగ్రహ ప్రతిష్ఠ తలకు మించిన భారము తలల్లీ అని అమ్మవారికి సమాధానం ఇచ్చారు.

.. ఇంకా ఉంది

శ్రీ ప్రణవపీఠం వారి
## గుడి-బడి
ఏలూరు

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి దివ్యానుగ్రహం తో దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గురుభక్తులు ఉగాది నాడు చలివేంద్రములను ఏర్పాటు చేసారుహైదరాబాద్, నాగ్పూర్, నెల్లూరు వంటి నగరములలో ఏర్పాటు చేసారు. గురుదేవుల అనుగ్రహంతో తెలుగు రాష్ట్రములలో ప్రతి చోట ఏర్పాటు కు ప్రయత్నములు జరుగుతున్నాయి







